# రోల్ మోడల్‌గా.. ఎల్బీనగర్

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- రూ.4.70కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

మన్సూరాబాద్, అక్టోబర్ 8: కాలనీల్లో దశలవారీగా అభివృద్ధిపనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి బాలాజీనగర్, చాణక్యపురి, అరుణోదయకాలనీ, బండ్లగూడ ఎల్లమ్మ టెంపుల్, గ్రీన్‌ఫీల్డ్స్‌కాలనీ, లక్ష్మీనర సింహాస్వామి కాలనీ, ఆప్కోకాలనీ, సాయిసుప్రబాత్‌కాలనీ, ఇంద్రప్రస్థకాలనీ, రాజీవ్ స్వగృహ సముదాయాల్లో రూ.4.70కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. అనితర సాధ్యమైన రిజిస్ట్రేషన్ల సమస్యను 118 జీఓ తీసుకువచ్చి పరిష్కరింపజేశానని తెలిపారు. వేలాది కోట్లతో ఎల్బీనగర్‌లో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్ ఫ్రీ జోన్‌గా మార్చడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్‌లో చేసిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు అనంతుల రాజిరెడ్డి, సీతారాం, తూర్పాటి కృష్ణ, సతీశ్‌యాదవ్, ఏర్పుల యాదయ్య, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చాణక్యపురికాలనీలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలిగా బుజ్జి

వనస్థలిపురం, అక్టోబర్ 8: నియోజకవర్గం బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలిగా హస్తినాపురానికి చెందిన బుజ్జి గోపాల్ నాయక్ నియమితులయ్యారు. ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆమెకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఆయనను గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం చారిలకు ధన్యవాదాలు తెలిపారు.

బుజ్జి గోపాల్ నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## లారీ చోరీ.. ముగ్గురు అరెస్ట్.. పరారీలో మరో నిందితుడు

మన్సూరాబాద్, అక్టోబర్ 8: రోడ్లపై పార్కింగ్ చేసిన లారీని అపహరించిన కేసులో ముగ్గురిని హయత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి రూ.11లక్షల విలువైన లారీ, బైకు, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని డీసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ బి.సాయిశ్రీ వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌కు చెందిన చహన్ రవి, గుండె అశోక్, మజీద్ స్నేహితులు. ముగ్గురు కలిసి ప్రస్తుతం నగరంలోని పహాడీషరీఫ్ ప్రాంతంలో ఉంటూ డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. చెడు సహవాసాలకు అలవాటు పడిన ముగ్గురు తాము సంపాదించిన సొత్తుతో కోరికలను తీర్చుకోవడం కష్టంగా మారింది. దీంతో ఈజీగా డబ్బులు సంపాదించేందుకు రోడ్లపై పార్కు చేసిన లారీలను చోరీ చేయాలని పథకం వేసుకున్నారు. వనస్థలిపురం, ఆటోనగర్ ప్రాంతాల్లో పలుసార్లు రెక్కీ నిర్వహించారు. గత నెల 26న హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద డ్రైవర్ లారీ పార్కు చేసిన విషయాన్ని గమనించారు. పార్కు చేసి డ్రైవర్ వెళ్లగానే చవాన్ రవి, గుండె అశోక్, మజీద్‌అలీ లారీని అపహరించుకుని ఆదిలాబాద్‌కు వెళ్లారు. అక్కడ లారీని అమ్మేందుకు ప్రయత్నించగా ఎవరూ కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. దీంతో లారీని ఆదిలాబాద్ నుంచి విజయవాడకు తీసుకెళ్లి విక్రయించాలనుకున్నారు. అప్పటికే లారీ అపహరణకు గురైన విషయాన్ని లారీ యజమాని హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో లారీని ఓఆర్ఆర్ మీదుగా విజయవాడకు తరలిస్తుండగా నిఘాపెట్టిన పోలీసులు ముగ్గురు నిందితులు చవాన్ రవి, గుండె అశోక్, మజీద్‌అలీని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా దొంగతనం విషయం బయటపడింది. అపహరించిన లారీని ఆదిలాబాద్ తీసుకెళ్లి కలర్, నంబర్ ప్లేట్ మార్చి అమ్మకానికి పెట్టిన ఎవరూ కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదని.. విజయవాడకు తీసుకెళ్లి లారీని విడి భాగాలుగా చేసి అమ్మేందుకు తీసుకెళ్తున్నట్లు విచారణలో నిందితులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న మరో నిందితుడు ఇక్బాల్ పరారీలో ఉన్నాడు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వర్‌రావు, వనస్థలిపురం ఏసీపీ భీమ్‌రెడ్డి, హయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హయత్‌నగర్-1 డిపోతో అనుబంధం మరువలేనిది

**– ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు**

హయత్‌నగర్, అక్టోబర్ 8: 30 ఏండ్ల సర్వీస్ జీవితంలో హయత్‌నగర్-1 డిపోతో ఉన్న అనుబంధం మరువలేనిదని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు అన్నారు. ఆదివారం హయత్‌నగర్ డిపో-1లో బదిలీపై వెళ్తున్న టి.రఘుకు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తి రీత్యా బదిలీలు జరిగినా హయత్‌నగర్ డిపో-1 ఉద్యోగులు, సిబ్బందిపై ఆధరాభిమానాలు అలాగే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్లు శ్రీనివాస్, విజయకుమారి, చందర్, నారాయణ, సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌రెడ్డి, నెహ్రూ, బాలిరెడ్డి, జంగయ్య, మైసా నరేశ్, లక్ష్మణ్, వినయ్, వెంకటేశ్, రాఘవేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు అడ్డుకోవడం సరికాదు

**– బీజేపీ కాంట్రాక్టర్‌తోనే పనులు ఆలస్యం**

ఉప్పల్, అక్టోబర్ 8 : అభివృద్ధి పనులను అడ్డుకోవడం, ప్రజాప్రతినిధులపై దురుసు ప్రవర్తన సరికాదని నాచారం కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. అభివృద్ధికి సహకరించని పార్టీలకు ప్రజలే బుద్ధిచెపుతారన్నారు. ఆదివారం నాచారం రాఘవేంద్రనగర్‌లో బీజేపీ నేతల తీరుపై కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీజేపీ కాంట్రాక్టర్‌తోనే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాల్సిన నేతలే అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. కమీషన్ల కోసం పనులు ఆపారని, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరని చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, సమీప కాలనీల అధ్యక్షులు, ప్రతినిధులు, దళిత నేతలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

చంపాపేట, అక్టోబర్ 8 : ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, చీర తిరుమలేశ్, మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

కాప్రా ఈద్గా మైదానంలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 8: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రయోజనాలు కాపాడేది సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు చేపట్టిందని, రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజారిటీతో మూడవసారి గెలిపించాలని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ఈద్గా మైదానంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు, కాప్రా ఈద్గాకమిటీ చైర్మన్ ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైనారిటీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో చేపట్టారని అన్నారు. అన్నిమతాలను సమానంగా చూస్తారని, శాంతి భద్రతలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించిన ప్రభు త్వం మరొకటిలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను కొన సాగించే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి రాబో యే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సభకు హాజరైన ముస్లిం మైనారిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బద్రుద్దీన్ మాట్లాడుతూ ..స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనారిటీలు పేదలుగానే కొనసాగారని, వారిని ఓటు బ్యాంకుగానే కాం గ్రెస్‌పార్టీ చూసిందని అన్నారు. ముస్లిం మైనారిటీలు విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని అన్నారు. ఎన్నో పథకాల ద్వారా ముస్లింలకు రుణాలు, ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనాలు సమకూరాయని, రాబోయే ఎన్నికల్లో ఉప్పల్‌తో పాటు, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బండారి నీలంరెడ్డి, వంశరాజ్ మల్లేశ్, తాజుద్దీన్, రహీం, సలీం, రఫీక్, అహ్మద్, గౌస్, అలీ, మతపెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

## హక్కులపై అవగాహన కల్పిస్తున్నాం

చర్లపల్లి, అక్టోబర్ 8 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తాడూరి గగన్‌కుమార్, రహీం, శ్రీనివాస్, నర్సింహాలు అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 71వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి చేశారని, విశ్వవిజ్ఞాని భారత రత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు.

**CAUTION NOTICE**

It is hereby informed to the General Public that my client Mr. B.Shiva Kanth S/o. B.Pavan Kumar, R/o. Flat No. 101, Himaja Residency, Navodaya Colony, Mehdipatnam, Hyderabad-28, has entered into an Agreement of sale in purchasing the Flat No. 402, admeasuring 840 Sq. Feet, with an undivided share of land 35 Sq. Yards., in the premises No. 16-2-742/F/23/402, Nikhitha Apartment, situated at Ashmangud, Gaddiannaram, Hyderabad- 36, for a valuable sale consideration and paid an Advance sale consideration to the owner i.e, Smt. Devender Kaur Gurditta, W/o. Dilip Singh G, who in turn purchased the said flat from 1) Kavitha Natu, W/o. Late Kishore V Natu, 2) Mr. Nikhil Kishore Natu, S/o. Late Kishore V Natu, and 3) Neha Kishore Natu, D/o. Late Kishore V Natu, vide Registered Sale Deed Doc. No. 6053/2022, SRO, Azampura, Hyderabad as they are the Legal Heirs of Late Kishore V Natu who died on 22-12-2021 and if anybody is having any claims, mortgage, right or title or any objection on the above said flat in transferring by way of Registered Sale Deed infavour of my client, approach the below mentioned Address within 7 days from the date of this caution notice with relevant documents, as otherwise my client will proceed further in getting Registration of the said flat in his favour by paying the balance sale consideration to the above said owner and if any claims made thereafter is deemed to be Null and Void and my client is not binding any claims made thereafter.

Sd/- **M.C.ADIMURTHY**
**Advocate**
Flat No.102, Venkat Sai Nest Apartments, Gudimalkapur, Mehdipatnam, Hyd-28.
Cell No.9849287705.